


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 324 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 3-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





## - ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల.. - పాయకరావుపేటలో నీరు వదిలిన సీఎం - ఎడమ కాలువకు 4,192 కోట్లు ఖర్చు - 4 లక్షల ఎకరాలకు సాగునీరు.. 9 లక్షల మందికి తాగునీరు - విశాఖ పరిశ్రమలకు 23 టీఎంసీలిస్తాం - ఈ కాలువను మరింత విస్తరిస్తాం - ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర, ఉన్నతాంధ్ర: సీఎం

**పాయకరావుపేట, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్):** గోదారమ్మ, కృష్ణమ్మ సహా రాష్ట్రంలోని నదులన్నిటినీ అనుసంధానించి తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పవిత్ర లక్ష్యాన్ని సాధించి ప్రతి ఎకరాకూ నీళ్లిస్తామని చెప్పారు. అందులో భాగంగానే నిన్న కృష్ణమ్మను తరలించి (వెలిగొండ) కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి నీళ్లిచ్చామని.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని తెచ్చామని చెప్పారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం గ్రామంలోని క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఆయన విడుదల చేశారు. అనంతరం పూజలు చేసి, జలహారతి ఇచ్చారు. గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్ర గీతంలో శంకరంబాడి సుందరాచారి చెప్పినట్లు.. 'గల గలా గోదారి కదిలిపోతుంటేను.. బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను.. బంగారు పంటలే పండుతాయి' అనే

4లో

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్ నేషన్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తైన సందర్భంగా గాంధీభవన్‌లో పార్టీ నేతలు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు నిర్బంధ వాతావరణంలో గడిపారని జగ్గారెడ్డి విమర్శించారు. స్వేచ్ఛ కావాలనే ఆకాంక్షతోనే ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో పోలీసుల నిర్బంధాలు లేవని, మీడియాపై ఆంక్షలు విధించలేదని జగ్గారెడ్డి అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు సచివాలయానికి స్వేచ్ఛగా వెళ్లే అవకాశాన్ని రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. అన్ని రంగాల్లో నియంతృత్వ ధోరణికి ముగింపు పలికి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని తీసుకొచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందని జగ్గారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ 1,000 రోజుల పాలనలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, రేషన్ కార్డులు పంపిణీ చేసి, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని తామే సాధించామని చెప్పుకునే కేసీఆర్ కుటుంబంలో తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసిన ఒక్కరినైనా చూపించాలని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నిస్తే కేటీఆర్ చెప్పే సమాధానం హాస్యాస్పదంగా ఉందని జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్ రాజీనామా చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని ముగ్గురు అసెంబ్లీకి రాకపోయినా ప్రభుత్వానికి ఎలాంటి సమస్య లేదని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ అండ్ ఫ్యామిలీని కాంగ్రెస్ ఎప్పుడో లైట్ తీసుకుంది' అని జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్‌కు ఎక్కడిదని జగ్గారెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. విద్యార్థుల త్యాగాలను తన ఖాతాలో వేసుకున్న కేసీఆర్.. తెలంగాణ కోసం కృషి చేసిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను విమర్శించకూడదని జగ్గారెడ్డి హితవు పలికారు.

## సూర్యగిరి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మహేశ్వరం, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): మహేశ్వరం మండలం తుక్కుగూడ డివిజన్ రావిర్యాల గ్రామం సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. మంగళవారం సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారుఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థించారు. గ్రామదేవతగా ఎల్లమ్మ తల్లిని కొలిచే భక్తుల విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోంది...ప్రజల విశ్వాసాలకు, మన సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ ఎల్లమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా సంక్షేమం మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాము.ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరికీ శాంతి, సంతోషం, సుభిక్షం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా న్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి..

### మహానేత సేవలను కొని యాడిన కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి...



**మేడ్చల్ /మేడిపల్లి/ సెప్టెంబర్ 02 / వన్ నేషన్ :** మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చిత్రపటాని కి తుంగతుర్తి రవి పూల మాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, పేదల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలు చారిత్రకమైన వని కొనియాడారు. పేద విద్యార్థుల కోసం 'ఫీజు రీయింబర్స్మెంట్', అభాగ్యుల ప్రాణాలు నిలపడానికి 'ఆరోగ్యశ్రీ', అన్నదాతల మోముల్లో చిరునవ్వులు చూడటానికి 'ఉచిత విద్యుత్' వంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది మంది ప్రజల గుండెల్లో వైఎస్సార్ దేవుడి గా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్ చిత్రపటా ని కి పూలు చల్లి తమ నివాళులు అర్పించారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

## 52వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌కు

# తెలంగాణ వాటర్ పోలో జట్టు కెప్టెన్‌గా లింగమనేని అనిరుధ్

### సెప్టెంబర్ 7 నుంచి 12 వరకు ఇండోర్‌లో జాతీయ స్థాయి పోటీలు



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): 52వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్--2026లో వాటర్ పోలో విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న జట్టును ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో గల IDA స్విమ్మింగ్ పూల్, పిప్లియాహానా స్పోర్ట్స్ వేదికగా సెప్టెంబర్ 7 నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. తెలంగాణ వాటర్ పోలో జట్టులో మొత్తం 15 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. లింగమనేని అనిరుధ్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి జి. ఉమేష్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. తెలంగాణ జట్టు సభ్యులు: లింగమనేని అనిరుధ్ - కెప్టెన్, అరవింద్ రేషమ్, బి. అక్షజ్, బండ్ల అద్వైత్, కటుకోజ్వాల భువన్, మద్ది మోహన్ దుర్గ, మధునాల అభినవ్, ఎండీ అజాన్, మహ్మద్ అబ్దుర్ రహ్మాన్ సిద్దిఖీ, సోమన్న బాన, ప్రదీప్ కదాలి, శ్రేయస్ మాధవరమ్, శ్రేయస్ రెడ్డి గాలి, శ్రీ అఖిల్ చారి విష్ణురోజు, స్వరన్ కంకణాల.

## గాంధీ ఆస్పత్రిలో బంగారు మైసమ్మకు ఘనంగా బోనాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఆవరణలోని బంగారు మైసమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఆస్పత్రి సిబ్బంది రేణుక, శశికళ ఆధ్వర్యంలో బోనాలు తీసుకొచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న సిబ్బంది.. ఆస్పత్రిలోని రోగులు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది అంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. బోనాల సందర్భంగా గాంధీ ఆస్పత్రి ఆవరణలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

### - ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నిబంధనల ఉల్లంఘన - ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి - అనుమతిలేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు..



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 2 (వన్ నేషన్ ప్రతినిధి): ఇబ్రహీంపట్నం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతం అభివృద్ధి పరంగా శరవేగంగా దూసుకుపోతోంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు నిబంధనలకు తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ఈ నిర్మాణాలు కొందరికి కాసులు కురిపిస్తుండగా... ప్రభుత్వ ఖజానాకు మాత్రం భారీ గండి పడుతుంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. జీ ప్లస్--2 అనుమతులు తీసుకుని జీ ప్లస్--4తో పాటు పెంట్‌హౌస్‌ల వరకు నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిషనర్ తో అక్రమార్కులు చక్రం తిప్పుతున్నారని, నిర్మాణదారుల నుంచి ముడుపులు తీసుకొని అధికారులు నిబంధనల అమలును పక్కన పెట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నోటీసులతో సరిపెట్టేస్తున్నారని, ఎక్కడైనా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సి వస్తే నిర్మాణంలో చిన్నపాటి రంధ్రం పెట్టి వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రజాప్రతినిధులు కూడా మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అనుమతిలేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్మీ జవాన్‌కు ఆత్మీయ సత్కారం



భాగ్యనగరం, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): దేశ రక్షణలో అంకితభావంతో సేవలందిస్తున్న ఆర్మీ జవాన్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తేనీటి విందు ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, బహుభాషావేత్త, 'మై గిఫ్ట్' రూపశిల్పి డా. పెరుక రాజు పాల్గొని, తమిళనాడుకు చెందిన జవాన్ పొన్ను పాండిని 'మై గిఫ్ట్ ఆత్మీయ సత్కారం'తో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా డా. పెరుక రాజు మాట్లాడుతూ, "చెట్టు తన ఫలాన్ని తాను తినదు... తన నీడను తాను కోరదు. అలాగే మనిషి కూడా ఇతరులకు ఉపయోగ పడుతూ తన జన్మను సార్థకం చేసుకోవాలి. ప్రతి జవాన్ సమాజానికి అద్దమై నిలవాలి... మరొకరి జీవితంలో దీపమై వెలగాలి" అని ఆకాంక్షించారు. దేశసేవతో పాటు మానవత్వం, పరస్పర గౌరవం, ఆత్మీయతను పంచుకో వడంలోనే జీవిత సార్థకత ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్ణాటకకు చెందిన జగన్, మహారాష్ట్రకు చెందిన హీరా, తమిళనాడుకు చెందిన పెరుమాల్, గణేష్‌తో పాటు పలువురు ఆర్మీ జవాన్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సమగ్ర బాలల అభివృద్ధి సంరక్షణను అందించేందుకు అంకురా హాస్పిటల్స్

### - న్యూ హొరైజన్స్ భాగస్వామ్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): అంకురా హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్ మరియు న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ భాగస్వామ్యంతో హైదరాబాద్ కుటుంబాలకు సమగ్ర, బహుళ విభాగాల బాలల అభివృద్ధి సేవలు మరింత చేరువ. హైదరాబాద్, అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్ మరియు న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ సంయుక్తంగా హైదరాబాద్ లోని అంకురా హాస్పిటల్ గచ్చిబౌలి మరియు కేపీహెచ్‌బీ యూనిట్లలో న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించాయి. ఈ కేంద్రాల ద్వారా హైదరాబాద్ నగరంలోని చిన్నారులు, వారి కుటుంబాలకు ప్రత్యేకమైన, బహుళ విభాగాలతో కూడిన బాలల అభివృద్ధి సేవలు మరింత చేరువ కానున్నాయి.

ఈ కేంద్రాలను శ్రీమతి అల్లు స్నేహా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సమీర్ హెచ్. దల్వాయి పాల్గొన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా అంకురా హాస్పిటల్‌కు చెందిన సమగ్ర వైద్య సేవల వ్యవస్థ, న్యూ హొరైజన్స్‌కు చెందిన బాలల అభివృద్ధి రంగంలోని ప్రత్యేక నైపుణ్యం ఒకే వేదికపైకి వస్తున్నాయి. తద్వారా నవజాత శిశువులు, చిన్నారులు, కౌమార దశలో ఉన్న పిల్లలు వివిధ అభివృద్ధి సంబంధిత సమస్యలకు అవసరమైన అనేక రకాల ప్రత్యేక సేవలను ఒకే చోట పొందే అవకాశం కలుగుతుంది.

న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ 2003లో ముంబైలో ప్రారంభమై, ప్రస్తుతం అక్కడ 7 శాఖలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బాలల అభివృద్ధి కేంద్రంగా ఎదిగింది. వడోదరలో కూడా శాఖను కలిగి ఉన్న ఈ సంస్థ, ఆన్‌లైన్ విభాగం ద్వారా కూడా సేవలను అందిస్తోంది. ఆటిజం, ADHD, సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్ మరియు ఇతర న్యూరోడైవర్సిటీ సమస్యలు ఉన్న పిల్లల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమాలను న్యూ హొరైజన్స్ అందిస్తోంది.

ఈ సంస్థను డాక్టర్ సమీర్ దల్వాయి (MD, DCH, DNB, FCPS, FIAP, LLB) స్థాపించారు. బాలల అభివృద్ధి రంగంలో ఆయన ప్రముఖ నిపుణుల్లో ఒకరు. ఈ సంస్థకు మిస్టర్ అనంత్ తలౌలికర్, కమ్మిన్స్ ఇండియా మాజీ సీఎండీ, ప్రస్తుతం ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్, అలాగే శ్రీమతి సంధ్యా కులకర్ణి, డైరెక్టర్, న్యూ హొరైజన్స్ గ్రూప్ మార్గదర్శకత్వం అందిస్తున్నారు.

ఈ కేంద్రంలో డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్లు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఫిజియోథెరపిస్టులు, క్లినికల్ మరియు కౌన్సెలింగ్ సైకాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, స్పీచ్, లాంగ్వేజ్ & కమ్యూనికేషన్ థెరపిస్టులతో వంటి వివిధ విభాగాలకు చెందిన నిపుణులు సేవలు అందిస్తారు.

ఆటిజం, లెర్నింగ్ డిజెబిలిటీ, ADHD, సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్ వంటి న్యూరో-డెవలప్‌మెంటల్ సమస్యలతో పాటు భావోద్వేగ, ప్రవర్తనా సమస్యలు ఎదుర్కొంటున్న పిల్లలు మరియు కౌమార దశలో ఉన్నవారు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు శాస్త్రీయ, సమగ్ర విధానాలతో ఈ కేంద్రం సహాయపడ తుంది. వివిధ వైద్య మరియు థెరపీ విభాగాలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, పిల్లల వివిధ అవసరాల కోసం కుటుంబాలు వేర్వేరు వైద్యులను, వేర్వేరు ప్రదేశాలను సందర్శించాల్సిన అవసరాన్ని కూడా తగ్గిస్తుంది.

ఈ సందర్భంగా అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం మాట్లాడుతూ "ప్రతి చిన్నారికి సరైన సమయంలో సరైన వైద్యం అందుబాటులో ఉండాలని అంకురాలో మేము విశ్వసిస్తున్నాం. పిల్లల శారీరక, అభివృద్ధి మరియు భావోద్వేగ అవసరాలను సమగ్రంగా పరిష్కరించడం ఎంతో ముఖ్యం. న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో మా భాగస్వామ్యం ఈ ఆలోచనకు సహజమైన విస్తరణ. వివిధ రంగాలకు చెందిన నిపుణుల బృందాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, గచ్చిబౌలి మరియు కేపీహెచ్‌బీ కేంద్రాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, కుటుంబాలకు సమగ్ర బాలల అభివృద్ధి సంరక్షణను మరింత సులభతరం చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. పిల్లలు అవసరమైన ప్రత్యేక సహాయాన్ని పొందుతూ, తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేలా సహకరించే సమగ్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించాలనే మా నిబద్ధతను ఈ భాగస్వామ్యం మరింత బలపరుస్తుంది" అని అన్నారు.

న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ మరియు డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ సమీర్ దల్వాయిలి మాట్లాడుతూ "ముంబైలో 24 సంవత్సరాలుగా బాలల అభివృద్ధి రంగంలో కొనసాగిస్తున్న మా ప్రయాణాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది. కుటుంబాలు, నిపుణులు, భాగస్వాములు మా లక్ష్యంపై ఉంచిన విశ్వాసం మరియు మద్దతు వల్లే ఈ ప్రయాణం సాధ్యమైంది. 150 మంది నిపుణులతో కూడిన మా బృందం భారతీయ కుటుంబాల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన 'న్యూ హొరైజన్స్ డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్ (NHDP)'ను అభివృద్ధి చేసింది. ఈ విస్తరణకు సహకరించిన అంకురా హాస్పిటల్స్‌కు, బాలల అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను మాతో పంచుకున్నందుకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ విలువైన సమయాన్ని కేటాయించి, మా కార్యక్రమాన్ని గౌరవించిన శ్రీమతి అల్లు స్నేహా రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌లో కుటుంబాలకు బాలల అభివృద్ధి సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, సమగ్రంగా అందించే విధానాన్ని బలోపేతం చేయాలనే ఉమ్మడి నిబద్ధతను రెండు సంస్థలు చాటుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రత్యేక నిపుణుల సమన్వయంతో పనిచేయడం ద్వారా, పిల్లల అభివృద్ధి అవసరాలను ముందుగానే గుర్తించడం, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన చికిత్సా విధానాలను అందించడం, అలాగే బాలల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాల్లో కుటుంబాలకు మార్గనిర్దేశం చేయడం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి.

అంకురా హాస్పిటల్ గచ్చిబౌలి మరియు కేపీహెచ్‌బీలోని న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్లు లిలిసోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకులి పనిచేస్తాయి. దీంతో హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కుటుంబాలు ఈ సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుంది.

హైదరాబాద్‌లో సమగ్ర బాలల అభివృద్ధి సేవలకు ప్రాప్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, పిల్లలు మరియు వారి కుటుంబాలకు మరింత సౌకర్యవంతమైన, సమన్వయంతో కూడిన సంరక్షణ మార్గాన్ని అందించడంలో ఈ కేంద్రాల ప్రారంభం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.

# మంత్రాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- మంత్రాలయం నియోజకవర్గం లో అట్టాసంగా, ఆర్భాటంగా, ఘనంగా జరిగాయి - మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న**



మంత్రాలయం, సెప్టెంబర్ 2 (వన్ నేషన్ ప్రతినిధి): కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలో సెప్టెంబర్ రెండవ తారీఖున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయిన శ్రీ కె పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మొదటగా కౌతాళం గ్రామ వెలుపల నుంచి గ్రామ మెయిన్ బజార్ల గుండా బస్టాండ్ దగ్గరలో కల ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ వరకు అటాహాసంగా ,ఆర్భాటంగావందలాది సైకిల్ మోటార్లతో, సైకిల్ మోటార్ ర్యాలీ జరిగింది. తదనంతరం సభ జరిగింది.

ఈ సభకు అధ్యక్షులుగా ఎస్ రామాంజనేయులు ఉన్నారు. సభ ఆర్గనైజింగ్ ఎస్ చిన్న గారుచేశారు. ఈ సభకు మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ కె పవన్ కళ్యాణ్ గారి పేరు మీద ఉన్న కేక్ కట్ చేసి అందరూ పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాల నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ నాయకులకు సభలో ఘన సన్మానం చేశారు. సభను ఉద్దేశించి మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి శ్రీ కే పవన్ కళ్యాణ్ గారి వల్ల ఆయన చేసిన కృషి వల్ల ఈరోజు ప్రభుత్వంలో ఎన్డీఏ కూటమి ఉందని ఎన్టీఆర్ కూటం ఏర్పడడానికి ముఖ్య కారణం శ్రీ కె పవన్ కళ్యాణ్



గారు అని వాల్మీకి బి లక్ష్మణ్ నొక్కి వక్కాణించారు. పంచాయతీరాజ్ శాఖ శ్రీ కె పవన్ కళ్యాణ్ గారి చేతిలో ఉన్నందువల్ల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని లక్ష్మన్న తెలిపారు. రాబోవు కాలంలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీటీసీలుగా జనసేన పార్టీ తరఫున పోటీ చేసే గెలవాలని జనసేన పార్టీ సహకారాలు అందరికీ ఉంటాయని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. ఈరోజు జనసేన పార్టీ యువజన విభాగం ఆవిర్భావ సందర్భంగా జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి తో సహ జనసేన పార్టీ నాయకులు అందరూ హర్షం వెలిబుచ్చారు.తధానంతరం ఎస్ రామాంజ నేయులు, ఎస్ చిన్న గారు, మంత్రాలయం మండల నాయకులు బివి రవిచంద్ర, లోకేష్, మరియు కొంతమంది జనసేన పార్టీ నాయకులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ కే పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యమత్యంతో కృషి చేసి పార్టీని బలోపేతం చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు ముఖ్య నాయకులు కౌతాళం రాంబాబు గారు, బీసీసీ చిన్న, రాంప్రసాద్, ఎర్రి స్వామి, తిక్కయ్య, నరసింహులు, రామాంజనేయులు, ఉదయ్ ఆచారి, రంగనాథ్, ఆకాష్, సిద్దేశ్, ప్రకాష్,చంద్ర, మల్లికార్జున, అంజి మొదలగు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు అరుదైన అత్యున్నత గౌరవం

**"భారత్ కళా వైభవ్--2026" రాష్ట్రస్థాయి అవార్డు ప్రదానం**



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధూమ్ -- దమ్ము నీదా? నాదా?" డాన్స్ కాంపిటీషన్ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు అరుదైన అత్యున్నత గౌరవం లభించింది. సాంస్కృతిక, సామాజిక సేవా రంగాలతో పాటు దివ్యాంగుల సంక్షేమం, హక్కులు, విద్య, ఉపాధి రంగాల్లో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా "భారత్ కళా వైభవ్--2026" రాష్ట్రస్థాయి అవార్డును ప్రదానం చేశారు.

ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును డాక్టర్ ఎండీ ఆరిఫ్ వుద్దీన్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ అందుకున్నారు.

దివ్యాంగుల హక్కుల కోసం నిరంతర పోరాటం: డాక్టర్ నకరకంటి అశోక్. ఈ సందర్భంగా డాక్టర్ నకరకంటి అశోక్ మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల సాధన కోసం విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం చేస్తున్న నిరంతర పోరాటానికి లభించిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. దివ్యాంగ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య, ఉద్యోగం, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

**దివ్యాంగుల ప్రతిభకు మరిన్ని వేదికలు కల్పిస్తాం: మారవేణి చంద్రశేఖర్ యాదవ్**

విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, దివ్యాంగులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణతో పాటు వారి కళా, సాంస్కృతిక మరియు ఇతర ప్రతిభా సామర్థ్యాలకు తగిన వేదికలు కల్పించేందుకు ఫోరం మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

**దివ్యాంగుల హక్కుల ఉద్యమానికి స్ఫూర్తిదాయకం**

విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు లభించిన "భారత్ కళా వైభవ్--2026" అత్యున్నత గౌరవం దివ్యాంగుల హక్కుల ఉద్యమానికి మరింత స్ఫూర్తినిస్తుందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు.

దివ్యాంగుల సంక్షేమం, హక్కులు, విద్య, ఉపాధి మరియు సామాజిక గౌరవం కోసం ఫోరం భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పనిచేస్తుందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి వెయ్యి రోజుల ఉచ్చు..

**- బోడుప్పల్, పీర్జాదిగూడలో భగ్గుమన్న గులాబీశ్రేణులు.. - 'బాకీ కార్డుల'తో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన మల్లారెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, మంద సంజీవ్ రెడ్డి!**



మేడ్చల్ / మేడిపల్లి / సెప్టెంబర్ 02 / వన్ నేషన్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని బోడు ప్పల్ మరియు పీర్జాదిగూడ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ పిలుపు మేరకు, పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలో, అలాగే



బోడు ప్పల్‌లో మంద సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసనలు ఘనంగా నిర్వహించారు. ఈ మహా నిరసన కార్యక్ర మాలకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా పోరుబాట ను ప్రారంభించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు నానా రకాల హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి గా విఫలమైందని గులాబీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ వైఫల్యా లను ప్రజలకు స్పష్టంగా కళ్లకు కట్టేలా ఏకంగా 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో గులా బీ శ్రేణులు ర్యాలీ నిర్వహిం చి హోరెత్తించారు. ఈ భారీ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దగా హామీలను మరోసారి ప్రజలకు గుర్తు చేశారు.అంతటితో ఆగ కుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇంకా ఏయే హామీలు బాకీ ఉందో పూస గుచ్చినట్లు వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన 'బాకీ కార్డులు' మరియు కరపత్రాలను స్థానిక ప్రజ లకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా, కనీసం తాగునీరు, విద్యుత్ వంటి అత్యవసర సేవలను అందించడంలోనూ ప్రభుత్వం విఫలమై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించా రు. కాంగ్రెస్ దొల్ల పాలనను, పథకాల అమలు వైఫల్యాల ను అణువణువు నా ప్రజల్లో కి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించా రు.పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు తీరును ప్రజల ముందే ఎండగట్టడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ నిరసనతో ఆగిపోకుండా, రాబోయే ఏడు రోజుల పాటు రోజుకొక వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నాయకులు మంద సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, శ్యామల శ్రీనివాస్, యూబీవీ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణతో పాటు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వందలాదిగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉప్పల్ డిపో టీజిఎస్ఆర్ టీ సి ఎంప్లాయిస్ యూని యన్ గౌరవ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు ఏకగ్రీవ ఎన్నిక...



మేడ్చల్ / మేడిపల్లి / సెప్టెంబర్ 3 (వన్ నేషన్): టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉప్పల్ డిపో గౌరవ అధ్యక్షుడిగా పీర్జాది గూడ కాంగ్రెస్ పార్టీ 10వ డివిజన్ అధ్యక్షుడు బండి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఆయనను మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా సత్క రించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాఘవులు, జీహెచ్‌జెడ్ అసిస్టెంట్ సెక్రటరీ, సికింద్రా బాద్ రీజినల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ భాను, హైదరాబాద్ రీజినల్ సెక్రటరీ పాపయ్య గౌడ్ పాల్గొన్నారు.అలాగే ఉప్పల్ డిపో అధ్యక్షుడు కాంతారా వు, ఉపాధ్యక్షులు సత్యయ్య గౌడ్, డిపో సెక్రటరీ ఎం.ఎస్. నారాయణ, జాయింట్ సెక్రటరీ సైదులు తదితర ప్రముఖ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# పాలిటెక్నిక్ విద్యను శక్తి శాఖలో విలీనం చేయద్దు

## - SBTET ని యథావిధిగా కొనసాగించాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్






హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారు. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీలో వచ్చిన అవకాశాన్ని ఎట్టిపరిస్థితుల్లో వదులుకోను అని స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు జగన్, జనార్దన్ ఆధ్వర్యంలో జీవో 97ను రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, యాదవ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విద్యార్థి నేతలు ఆజాద్, మందాల భాస్కర్, సుధీర్, శ్రవణ్ పాలిటెక్నిక్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్ వ్యవస్థలోనే విద్య, నైపుణ్యం రెండు ఉన్నాయని కోదండరాం అన్నారు. జీవో 97పై విద్యార్థులు, నేతలు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.శక్తి స్కీంపై పట్టింపులకు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానిదే పరువు పోతుందని ఎంపీ ఆర్ కృష్ణయ్య సూచించారు. స్కిల్ లేనివాళ్లకి నైపుణ్యం నేర్పించాలని, డిప్లొమా విద్యార్థులకు ముందునుంచే స్కిల్ ఉందన్నారు. ఇందుకు సాక్ష్యం వారు ఏటా పొందుతున్న క్యాంపస్ ఉద్యోగాలే అని తెలిపారు. జీవో 97పై వెనక్కి తగ్గితే ప్రభుత్వానికే మంచి పేరు వస్తుందని వెల్లడించారు. ఒకవేళ మొండిగా వ్యవహరిస్తే పూర్తి స్థాయిలో ఉద్యమం చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. విద్యాశాఖలో ఉన్న వాదీజును కార్మిక శాఖలోకి కలపడం సరికాదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. తాము స్కిల్ యూనివర్సిటీకి వ్యతిరేకం కాదన్న ఆయన... నైపుణ్య అభివృద్ధికి సాంకేతిక విద్యకి తేడా ఉంటదని గుర్తు చేశారు. ఎంత గొప్ప చరిత్ర, ట్రాక్ రికార్డు కలిగిన పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నాశనం చేసేందుకే జీవో 97ను తీసుకువచ్చారని విమర్శించారు. ఇకనైనా కళ్ళు తెరిచి శక్తి స్కీంను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరంగా కోట్లాడుతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల విఫలంపై బిఆర్ఎస్ నేతల నిరసన




బాలాపూర్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి బాలాపూర్ మండల కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు,




కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా సరిగ్గా నెరవేర్చలేదని, హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు నేడు అష్టకష్టాలు పడుతున్నారని, ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకోవడం మాత్రమే కాకుండా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యతఅని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు మా ఉద్యమ పోరాటం ఆగదని, ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# నేడు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి ప్రారంభించనున్న సీఎం



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): హైదరాబాద్‌లో అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. సైదాబాద్‌లోని నల్లగొండ ఎక్స్ రోడ్డులో రూ.620 కోట్లతో నాలుగు లేన్లుగా 3.32 కిలోమీటర్ల మేర నిర్మించిన వంతెనను గురువారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్లగొండ ఎక్స్ రోడ్డు నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా ఓవైసీ జంక్షన్ వరకు ట్రాఫిక్‌కు అవాంతరాలు లేకుండా ఈ కారిడార్‌ను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధి లోని నాదర్‌గుల్ డివిజన్‌లో దివంగత ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి ఆయన ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, నవారు మల్లారెడ్డి తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలనలో పథకాల అమలు లో సక్సెస్




హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వన్‌నేషన్): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచింది. చాలా సందర్భాల్లో చెప్పినా... గత ప్రభుత్వం లో స్వేచ్ఛ లేదు.. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ వచ్చింది. పోలీసులతో ఆటంకాలు లేకుండా నడుస్తుంది. ధర్నా చేయాలన్నా.. సచివాలయం వెళ్ళాలి అన్నా స్వేచ్ఛ వచ్చింది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే. ఎవరికి నచ్చినా..నచ్చకపోయినా స్వేచ్ఛ వచ్చింది. యువకులు... ఉద్యోగులు.. కోరుకున్నది స్వేచ్ఛ ఉండాలి అనే. కేసీఆర్ హయంలో స్వేచ్ఛ లేదని కసి పెంచుకుని... కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకున్నారు ప్రజలు. ఎన్నికల్లో ఇచ్చిన పథకాలు అమలులోకి వచ్చాయి.ప్రజలు అనుభవిస్తున్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 250 యూనిట్ల కరెంట్.. 500 కి సిలిండర్. సన్నబియ్యం..రేషన్ కార్డులు ఇచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ అమలు చేసే నిఖిత సీఎం అయ్యాక కనుమరుగైంది. రేవంత్ సీఎం అయ్యాకా 10 లక్షల వరకు ట్రీట్మెంట్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది ప్రభుత్వం. రుణమాఫీ ..ఉద్యోగాలు ఇచ్చింది ప్రభుత్వం. పదేళ్లలో పూర్తి గా ఉద్యోగాలు ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ వెయ్యి రోజుల్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చింది. కాంగ్రెస్ లుచ్ఛ అంటే.. నువ్వు లంగ వా..? లంగ వి నువ్వు. రాహుల్ గాంధీ ఉన్నాడా సచ్చుదా అంటున్నాడు. తిన్నింటి వాసాలు లెక్క పెట్టే వ్యక్తి కేటీఆర్. రాష్ట్ర విభజన కోసం వాళ్ళ ఇంటి చుట్టూ భజన చేశారు. కుటుంబం కుటుంబం అంతా తిరిగినప్పుడు ఏమైంది. ప్రజలు ఉద్యమం చేస్తే.. కేసీఆర్ క్లైమ్ చేసుకున్నారు. కేసీఆర్ ఉద్యమం లో మీ కుటుంబం చనిపోయిందా..? వేరే కుటుంబాలు చనిపోయారు. మాజీ సీఎం కొడుకువు. రాహుల్ గాంధీ పట్ల పద్ధతిగా మాట్లాడుకో. కేటీఆర్ ముఖం చూస్తే తిట్టబుద్ధి కాదు. కానీ రాహుల్ గాంధీ నీ అట్లా అనడం ఎందుకు ..? అధికారం పోగానే చెరువులో నుండి చేపలు బయట పడితే కొట్టుకున్నట్టు కొట్టుకుంటున్నాడు. నువ్వు ఆశలు ఉన్నోదివి. రాహుల్ గాంధీ కుటుంబం ఇచ్చిన రాష్ట్రం ఇది. వాళ్ళు నిర్ణయం వల్లనే కదా...మీ నాన్న CM అయ్యాడు..నువ్వు మంత్రి అయ్యావు. రాహుల్ గాంధీ కుటుంబం మీకు ఏం అన్యాయం చేసింది. రాష్ట్రం ఇచ్చి...ఏపీ లో కాంగ్రెస్ ను చంపుకుంది. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తా అని నిర్ణయించింది..అందుకు బీజేపీ మద్దతు ఇవ్వాల్సి వచ్చింది. పద్ధతి లేకుండా మాట్లాడొద్దు కేటీఆర్. రాష్ట్రం విభజన జరిగితే.. దళితున్ని సీఎం చేస్తా అన్నాడు కేసీఆర్. ఆయనే జవీ అయ్యాడు. ఇంతకంటే ధోకా ఎక్కడైనా ఉంటుందా..?. కేసీఆర్ రాజీనామా చేస్తే ఏం కాదు. కాంగ్రెస్ లో హేమాహేమీ లు ఉన్నారు. ప్రతిపక్షం గా సవాలక్ష మాట్లాడతారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లో ముందుంటది. మిగిలినవి అమలు చేస్తాం. కేసీఆర్ అసలు అసెంబ్లీ కే రావద్దు. ముగ్గురు రాకండి. ముగ్గురు మీాూ లు కాకండి సరిపోద్ది. ప్రతిపక్షం... మేం అమలుచేస్తున్న పథకాల పై చర్చ చేయడం లేదు. ఉచిత బస్సు మీద చర్చకు సిద్ధంగా ఉందా BRS. ఉచిత విద్యుత్ మీద సన్నబియ్యం మీద చర్చకు వస్తారా..? ఇందిరమ్మ ఇండ్ల మీద డబుల్ బెడ్ రూమ్ పదేళ్లలో ఏ ఊర్లో అయినా కట్టారా..? మేం ఇందిరమ్మ ఇండ్లు చూపిస్తాం. మీరు సిద్ధమా..? రాహుల్ గాంధీ మీద కేటీఆర్ మాట్లాడటం అంటే తిన్నింటి వాసాలు లెక్కించడమే. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లనే మీ నాన్న సీఎం... నువ్వు మంత్రి అయ్యింది

# గలగలా గోదారి!

(1వ పేజీ తరువాయి)

పాటను నిజం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలని నమ్ముతానన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని గడిచిన ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్‌తో కలిసి తాను ప్రజల వద్దకు వచ్చానని.. మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించారని.. ఆ దీవెన ఫలితంగానే నేడు అనకాపల్లికి గోదారమ్మ వచ్చిందని చెప్పారు. 'ఉత్తరాంధ్ర గడపలో అడుగుపెట్టిన గోదావరికి ప్రణమిల్లుతున్నాం. మీరంతా కూడా నమస్కరించి స్వాగతం పలకాలి' అని సీఎం భావోద్వేగంతో ప్రజలకు పిలుపిచ్చారు.

నిన్న వెలిగొండ ప్రాజెక్టుతో కృష్ణమ్మను కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి తీసుకెళ్లామన్నారు. శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి మార్కాపురం చెన్నకేశవుడి చెంతకు కృష్ణమ్మ దిశ మార్చుకుని నల్లమల కొండలను చీల్చుకుని వచ్చిందని తెలిపారు. గోదావరి నది మూడు పాయలై (గౌతమి, వశిష్ఠ, వైనతేయ) సముద్రంలో సంగమిస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి తరలివచ్చిందన్నారు. తాను హెలికాప్టర్‌లో వస్తూ చూశానని, అద్భుతమైన పనితీరుకు నిదర్శనంగా కాలువలు కనిపిస్తున్నాయని తెలిపారు. తూర్పు కనుమలు, అడవులు, వాగులు, నదులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్యదేవుడి ఆశీస్సులతో గోదావరి ఇక్కడకు వచ్చిందన్నారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.